# శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం

## అడ్మిన్  ఆఫీసు , ములుగు (గ్రామం & మండలం), సిద్ధిపేట్ జిల్లా – తెలంగాణ

## తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి వాతావరణ ఆధారిత ఉద్యాన సలహాలు

**20-08-2026 నుండి 26-08-2026**

**గత మూడు రోజుల వాతావరణం**

గత మూడు రోజులుగా వర్షపాతం పాక్షికంగా మబ్బులతో కూడి ఉంది. తేలికపాటి చిరుజల్లులతో కూడిన వర్షపాతం కొన్ని ప్రాంతాలలో నమోదయినది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 30 డిగ్రీల సెల్సియస్ మరియు కనిష్ఠ ఉష్ణోగ్రతలు 23 డిగ్రీల సెల్సియస్ గా నమోదైంది.

**రాబోయే ఐదు రోజుల వాతావరణ సూచన**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం పగటి ఉష్ణోగ్రతలు 29 నుండి 30 డిగ్రీల సెల్సియస్ మధ్య రాత్రి ఉష్ణోగ్రతలు 23 నుండి 24 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు. ముఖ్యంగా ఆగస్టు 23 మరియు 24 తేదిలలో ఇతర రోజులతో పోలిస్తే కొంత ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది.

**మొదటి రోజు (20/08/2026 08:30 గంటల నుండి 21/08/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. హెచ్చరికలు లేవు.

**రెండవ రోజు (21/08/2026 08:30 గంటల నుండి 22/08/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. హెచ్చరికలు లేవు.

**మూడవ రోజు (22/08/2026 08:30 గంటల నుండి 23/08/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. హెచ్చరికలు లేవు.

**నాలుగవ రోజు (23/08/2026 08:30 గంటల నుండి 24/08/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. హెచ్చరికలు లేవు.

**ఐదవ రోజు (24/08/2026 08:30 గంటల నుండి 25/08/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. హెచ్చరికలు లేవు.

కూరగాయలు

- తేలికపాటి వర్షాలు కొనసాగుతున్నందున ఆకుకూరలు మరియు కొత్తగా నాటిన కూరగాయ పంటల్లో అధిక నీటిపారుదల చేయకూడదు.
- వర్షపాత సూచనలు తక్కువ ఉన్నందున తోటల్లో కలుపు తీసుకోవటం, మొక్కలకు ఊతం ఏర్పాటు మరియు అవసరమైన అంతర సేద్యపు పనులను చేపట్టవచ్చు. అయితే నేల తేమ ఎక్కువగా ఉన్నప్పుడు పొలంలోకి వెళ్లడం నివారించాలి.
- సొరకాయ, బీరకాయ, కాకరకాయ, దోసకాయ వంటి తీగజాతి కూరగాయ పంటల్లో తీగలను తాడుతో వదులుగా పందిరికి కట్టాలి. దీనివల్ల తీగలు నేలను తాకకుండా ఉంటాయి. అలాగే మొక్కల్లో గాలి ప్రసరణ మెరుగుపడి, ఆకులు మరియు కాయలపై అధిక తేమ నిల్వ ఉండదు దీని ద్వారా తేమ ద్వారా అభివృద్ధి చెందే తెగుళ్లను తగ్గించవచ్చు.
- నర్సరీలో నారు కుళ్ళు తెగులు నివారణకు, లక్షణాలు కనిపించిన వెంటనే మెటలాక్సిల్ + మ్యాంకోజెబ్ 72% WP @ 2.5 గ్రాములు/లీటరు నీరు లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ @ 3 గ్రాములు/లీటరు నీరు కలిపి నర్సరీ మడులలో డ్రెంచింగ్ చేయాలి.
- భారీ వర్షపాతాలు లేనందున పూత మరియు కాయ దశలో ఉన్న పంటలకు నత్రజని ఎరువు మరియు ఇతర సూక్ష్మపోషకాలను అంధించాలి.
- పంటలను తరచూ పరిశీలిస్తూ పేను బంక, తెల్లదోమలు, తామర పురుగులు, పచ్చ దోమ, కాయతొలిచే పురుగులు మరియు ఆకు తొలిచే పురుగుల ఉధృతిని గమనించాలి. రసం పీల్చే పురుగుల పర్యవేక్షణ మరియు నియంత్రణ కోసం ఎకరాకు 20 పసుపు రంగు మరియు 20 నీలం రంగు జిగురు అట్టలను ఏర్పాటు చేయాలి.
- పురుగుల ఉధృతి ఆర్థిక నష్ట స్థాయిని (ETL) మించినప్పుడు, ఇమిడాక్లోప్రిడ్ 17.8 SL @ 0.3 మి.లీ./లీటరు నీరు లేదా థియామెథాక్సామ్ 25 WG @ 0.25 గ్రాములు/లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- టమాటా మరియు మిరప పంటల్లో కాయతొలిచే పురుగుల నివారణకు ఎకరాకు 5 ఫెరోమోన్ ట్రాప్స్ ఏర్పాటు చేయాలి. అలాగే పురుగు సోకిన కాయలను సేకరించి నాశనం చేయడం ద్వారా పురుగు వ్యాప్తిని తగ్గించవచ్చు.
- మిరప (నర్సరీ దశలో నారుకుళ్ళు తెగులు నిర్వహణ – తక్కువ వర్షపాత పరిస్థితులలో నిర్వహణ పద్ధతి)
  - 15–20 సెం.మీ. ఎత్తైన, నీరు నిల్వ కాకుండా ఉండే నర్సరీ మడులను ఏర్పాటు చేయాలి. విత్తనాలను ట్రైకోడెర్మా ఆస్పెరెల్లం @ 10 గ్రా./కిలో విత్తనం లేదా క్యాప్టాన్/థైరమ్ @ 3 గ్రా./కిలో విత్తనంతో శుద్ధి చేయాలి. నారుకుళ్ళు లక్షణాలు కనిపిస్తే మెటలాక్సిల్ + మ్యాంకోజెబ్ (రిడోమిల్ గోల్డ్ MZ 68 WG) @ 2.5 గ్రా./లీటరు లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ @ 3 గ్రా./లీటరు ద్రావణంతో నర్సరీ మడులను డ్రెంచింగ్ చేయాలి. నీరు నిల్వ కాకుండా సరైన నీటి పారుదల కల్పించాలి.
  - నర్సరీలో వరుసల పద్ధతిలో విత్తనాలు వేయాలి. దీని వల్ల మొక్కలు సమానంగా పెరగడంతో పాటు గాలి ప్రసరణ మెరుగుపడి నిర్వహణ సులభమవుతుంది. (నల్ల తామర పురుగు మరియు మిరప ఆకు ముడత వైరస్) ను తట్టుకొనే హైబ్రిడ్లను ఎంపిక చేయాలి. అర్క తేజస్వి హైబ్రిడ్ సాగుకు సిఫారసు చేయబడుతుంది.
  - తక్కువ వర్షపాతం (ఎల్నినో) పరిస్థితుల్లో, నర్సరీలో తేలికపాటి మరియు తరచుగా నీరు అందించి నేల తేమను నిలుపుకోవాలి. వరిగడ్డి లేదా ఇతర సేంద్రీయ మల్చింగ్ ఉపయోగించి తేమను సంరక్షించాలి. అధిక

ఉష్ణోగ్రతల సమయంలో 50% షేడ్ నెట్ ఏర్పాటు చేసి మొక్కలను వేడి ఒత్తిడి నుంచి రక్షించి మంచి మొక్కల పెరుగుదలను సాధించాలి.

- చివరి దుక్కిలో బాగా కుళ్లిన పశువుల ఎరువు (FYM) 20-25 టన్నులు హెక్టారుకు ట్రైకోడెర్మా సూడోమోనాస్ + @ 2.5 కిలోల చొప్పున హెక్టారుకు కలిపి నెలలో బాగా కలపాలి.

పండ్లు

- మామిడి
  - ఆకుగూడు కట్టే పురుగుల గూళ్లను వెదురు కర్రలతో దులిపి, క్లోరిపైరిఫాస్ @ 2 మి.లీ./లీ. లేదా ఎసిఫేట్ @ 1.5 గ్రా./లీ. పిచికారీ చేయాలి.
  - కాండం తొలుచు పురుగు ఉన్నట్లయితే, గట్టి ఇనుప తీగను కాండం లోపలికి చొప్పించి బయటికి లాగి చంపివేసి, రంధ్రాలలో క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. మందును 1 మి.లీ. నీటికి కలిపిన ద్రావణాన్ని లేదా పెట్రోలు లేదా అల్యూమినియం ఫాస్ఫైడ్ బిళ్లలను వేసి, బంకమట్టితో మూయాలి.
  - కొత్తగా చిగురించిన ఆకులపై కార్బెండజిమ్ మందును లీటరు నీటికి 1 గ్రాము చొప్పున కలిపి పిచికారీ చేయాలి.
  - కొత్తగా వచ్చే చిగురులపై సూక్ష్మధాతు పోషకాల లోపాలు తలెత్తే అవకాశం ఉన్నందున, లీటరు నీటికి 2 గ్రాముల ఫార్ములా—4 సూక్ష్మధాతు పోషక మిశ్రమాన్ని కలిపి పిచికారీ చేయడం ద్వారా ఈ లోపాలను నివారించవచ్చు.
- జామ
  - టీ దోమ మరియు గజ్జితెగులు యొక్క సంక్లిష్ట లక్షణాలు గమనించినట్లయితే, దెబ్బతిన్న పండ్లను, ఎండుపుల్లలను సేకరించి నాశనం చేయాలి మరియు తరువాత ల్యామ్డాసైహలోత్రిన్ @ 0.5-1.0 మి.లీ/లీటరు + (కార్బెండజిమ్ + మాంకోజెబ్)@ 2 గ్రా/లీ చొప్పున పిచికారీ చేయాలి.
  - తగినంత తేమ ఉన్నప్పుడు 5 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు గల ప్రతి చెట్టుకు బాగా చివికిన పశువుల ఎరువు (సుమారు 75 కిలోలు) ప్రతి చెట్టు పాదులో వేయాలి. అలాగే, సిఫారసు చేసిన మోతాదులో 545 గ్రా. యూరియా + 1,250 గ్రా. SSP + 425 గ్రా. పొటాష్ (MOP) వేయాలి.
- నిమ్మ మరియు బత్తాయి
  - బత్తాయి మరియు నిమ్మలో పరిపక్వతకు వచ్చిన 'అంబే బహార్' (జనవరి—ఫిబ్రవరిలో పూత, జూలై—ఆగస్టులో కోత) పంటను కోయాలి.
  - తగినంత వర్షం పడకపోతే, నిమ్మ మరియు బత్తాయి తోటలలో మొక్కల పెరుగుదల కోసం నీటిపారుదల ద్వారా నేలలో తగినంత తేమను కాపాడుకోవాలి.
  - నిమ్మలో సిట్రస్క్యాంకర్/గజ్జితెగులు గమనించినట్లయితే, తెగులు సోకిన కొమ్మలు మరియు ఆకులను తొలగించి నాశనం చేయాలి. కాపర్ఆక్సిక్లోరైడ్ 50 WP @ 30 g + స్ట్రెప్టోసైక్లిన్ 1g 10 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయాలి.

- **నేరేడు** - చెట్ల చుట్టూ నీరు నిల్వకుండా డ్రైనేజ్ ఏర్పాటు చేయాలి. అధిక తేమ ఉన్న సమయంలో తోటలను తరచూ పరిశీలించి పురుగులు, తెగుళ్లను గుర్తించాలి. సిఫార్సు చేసిన ఎరువులు మరియు మొక్కల సంరక్షణ చర్యలను వర్షాల మధ్య వచ్చే పొడి రోజుల్లో చేపట్టాలి. భారీ వర్షాలు లేదా బలమైన గాలుల వల్ల దెబ్బతిన్న కొమ్మలను కత్తిరించి తొలగించాలి. దీంతో వ్యాధుల వ్యాప్తి తగ్గుతుంది.

ఔషధ మరియు సుగంధ మొక్కలు

- పసుపు
  - యూరియా 50 కేజీలు మరియు పోటాష్ 25 కేజీలు ఒక ఎకరాకు ఉండే విధంగా పై పాటుగా చల్లుకోవాలి.
  - మెటలాక్సిల్ + మాంకోజెబ్ (2.0 మీ.లి/ఒక లీటరుకు ) ఉండే విధంగా మొక్కల మొదళ్ళ దగ్గర పోసుకోవడం గాని లేదా డ్రిప్ ద్వారా ఇవ్వడం ద్వారా దుంప కుళ్ళుని నివారించవచ్చు.
- అల్లం
  - యూరియా 54 కేజీలు ఒక ఎకరాకు ఉండే విధంగా పై పాటుగా చల్లుకోవాలి. వర్షాలు లేనట్లయితే 2 నుండి 3 సార్లు నీరు పారించుకోవాలి.
  - మెటలాక్సిల్ + మాంకోజెబ్ (3.0 గ్రా /ఒక లీటరుకు ) ఉండే విధంగా మొక్కల మొదళ్ళ దగ్గర పోసుకోవడం గాని లేదా డ్రిప్ ద్వారా ఇవ్వడం ద్వారా దుంప కుళ్ళుని నివారించవచ్చు. వేప పిండిని 200 కేజీలు ఒక ఎకరాకు ఉండే విధంగా పైపాటుగా చల్లుకుని నీరందించడం ద్వారా దుంప కుళ్ళుని అరికట్టవచ్చు
- ఆయిల్ పామ్
  - వర్షాకాలంలో ముందు జాగ్రత్తగా కొమ్ము పురుగు నివారణకు ప్రొపికోనాజోల్ + డైఫెనోకోనాజోల్ @ 1 మి.లీ./లీటర్ లేదా కార్బెండాజిమ్ + మాంకోజెబ్ @ 3 గ్రా./లీటర్ + స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్ @ 2 గ్రా./లీటర్ మిశ్రమంతో ద్రావణాన్ని తయారు చేసి, మొక్క మొవ్వ భాగం గెలల మీద మరియు పాదు భాగంలో తడిచేలాగా పిచికారి చెయ్యాలి.
  - గానోడెర్మాతెగులుసోకిన ఆయిల్ పామ్ మొక్కలకు ఈ క్రింది పద్ధతులలో చికిత్స చేయాలి: ప్రొపికోనజోల్ (ఒక్కో ఆయిల్ పామ్ మొక్కకు 40 లీటర్ల నీటిలో 80 మి.లీ. మందుకలిపి) తో నేలను తడపడం, పైరాక్లోస్ట్రోబిన్ + టెబుకోనజోల్ (100 మి.లీ. నీటిలో 10 మి.లీ.) తో కాండానికి ఇంజెక్షన్ చేయడం, మరియు కాండానికి శస్త్రచికిత్స చేసి, ఆ తరువాత కార్బెండాజిమ్ + మాంకోజెబ్ (1 లీటరు నీటిలో 10 గ్రాములు) పేస్టులా పూయాలి.
  - సంచి పురుగు, ఆకు సాలెపురుగు మరియు గొంగళి పురుగుల నివారణకు, లాంబ్డా సైహలోత్రిన్‌ను లీటరు నీటికి 1 మి.లీ. చొప్పున కలిపి పిచికారీ చేయాలి.

పూలు

- గులాబీ - ప్రస్తుత మబ్బులు మరియు తేమతో కూడిన వాతావరణం వల్ల రెండు సాధారణ వ్యాధులు సులభంగా సోకే ప్రమాదం ఉంది: నల్లటి మచ్చల తెగులు మరియు బూడిద తెగులు.

  ఎ. నల్లటి మచ్చల తెగులు యాజమాన్యం

  - **రాకుండా నిరోధించడానికి** - వాతావరణం తెరిపించిన రోజుల్లో (వర్షం లేనప్పుడు), ఆరోగ్యకరమైన ఆకులకు తెగులు సోకకుండా నివారించడానికి లీటరు నీటికి 2 మి.లీ. మాంకోజెబ్ లేదా క్లోరోథలోనిల్ కలిపి పిచికారీ చేయాలి.
  - **వచ్చిన తర్వాత నివారణ** - నల్లటి మచ్చలు వేగంగా వ్యాపిస్తున్నట్లయితే, వ్యాధిని సమర్థవంతంగా అరికట్టే బలమైన మందులైన ప్రోపికొనజోల్ లేదా హెక్సాకొనజోల్ ను లీటరు నీటికి 1 మి.లీ. చొప్పున, లేదా డైఫెనోకోనజోల్ ను లీటరు నీటికి 0.5 మి.లీ. చొప్పున కలిపి పిచికారీ చేయాలి.

  బి. బూడిద తెగులు యాజమాన్యం

  - **కొమ్మల కత్తిరింపు (గాలి ఆడేలా చూడటం)** - మొక్క లోపల గుబురుగా, అదనంగా ఉన్న కొమ్మలను కత్తిరించాలి. దీనివల్ల ఆకుల మధ్య గాలి బాగా ఆడి, మొక్క పొడిగా ఉంటుంది.
  - **వచ్చిన తర్వాత నివారణ** - లేత ఆకులపై తెల్లని బూడిద లాంటి లక్షణాలు చూసిన వెంటనే, అజాక్సీస్ట్రోబిన్ లేదా మైక్లోబుటానిల్ ను లీటరు నీటికి 1 మి.లీ. చొప్పున, లేదా ఫ్లూసిలాజోల్ ను లీటరు నీటికి 0.5 మి.లీ. చొప్పున కలిపి పిచికారీ చేయాలి.

- జెర్బెరా (పాలీహౌస్ సాగు)

  - **పాలీహౌస్ భద్రత** - వేగంతో వీచే ఈదురు గాలులను తట్టుకునేలా పాలీహౌస్ ఫ్రేమ్ (నిర్మాణం) మరియు ప్లాస్టిక్ కవర్ బలంగా ఉన్నాయో లేదో సరిచూసుకోవాలి.
  - బూడిద తెగులు (గ్రే మోల్డ్) మరియు వేరు కుళ్లు తెగులు రాకుండా, ప్రతిరోజూ ఒకే సమయానికి (టైమర్ ప్రకారం) కాకుండా, ముందుగా మట్టిలో తేమను చేతితో సరిచూసుకుని, నేల ఆరిపోయి ఉంటేనే నీరు పెట్టాలి.
  - అధిక వర్షాల వల్ల పూల కుళ్లు తెగులు సోకి పూలు పాడవకుండా వర్ష సూచనకు ముందు రోజే పూలను కోసి మార్కెట్ కు గానీ లేదా కోల్డ్ స్టోరేజ్ కి గానీ తరలించాలి.